సాక్షి ప్రకాశం

ఆదివారం । 4 । ఫిబ్రవరి । 2024



పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశించారు. - 8లో..



రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

జిల్లాలో శనివారం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతిచెందగా 8 మందికి గాయాలయ్యాయి. - 8లో..

గరిష్టం/కనిష్టం 32/23

వాతావరణం

ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి. పొగమంచు కురుస్తుంది.

న్యూస్‌రీల్

బదిలీపై వచ్చిన తహసీల్దార్లకు పోస్టింగ్‌లు

ఒంగోలు అర్బన్: ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పనిచేస్తున్న తహసీల్దార్లను గుంటూరు, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలకు బదిలీ చేసిన విషయం తెలిసిందే. అదే విధంగా ఆయా జిల్లాల నుంచి ప్రకాశం జిల్లాకు బదిలీపై వచ్చిన తహసీల్దార్లకు కలెక్టర్ పోస్టింగ్‌లు కేటాయించి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. కలెక్టరేట్ ల్యాండ్స్-2 సూపరింటెండెంట్‌గా బీఆర్ ఎల్‌వీ ప్రసాద్, కనిగిరి ఆర్‌డీఓ కార్యాలయంలో డీఏఈగా కేవీ ప్రసాద్, ఒంగోలు ఆర్‌డీఓ కార్యాలయ డీఏఓగా సీహెచ్ కృష్ణారావు, మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయం డీఏఓగా ఏ వేణుగోపాల్‌రావులను నియమించారు. తహసీల్దార్లుగా వెలిగండ్ల మండలం తహసీల్దార్‌గా పసుపులేటి హేమంత్‌కుమార్, దోర్నాల పి.అనురాధ, పుల్లలచెరువు టి. శ్రీనివాసులు, త్రిపురాంతకం బి.రామకృష్ణ శివప్రసాద్, యర్రగొండపాలెం బి.సోమ్లానాయక్, తాళ్లూరు షేక్ మహ్మద్ హుస్సేన్, కురుచేడు ఏవీ సుధాకర్, ముండ్లమూరు జె.మధుబాబు, దొనకొండ కె. సుజాత, చీమకుర్తి జి.సుజాత, మద్దిపాడు ఎం భవానీశంకర్, నాగులుప్పలపాడు ఎస్‌కే మీరావళి, ఒంగోలు అర్బన్ జి.సిద్దార్థ్, కొత్తపట్నం ఎస్ సురేష్, కొండపి బి.కిరణ్‌కుమార్, మద్దిపూడి కేవీబీటీ సుందరమ్మ, దర్శి బి.పద్మావతి, సింగరాయకొండ శంకాల రామయ్య, పీసీపల్లి ఏ పద్మావతి, కొమరోలు ఎస్ చంద్రశేఖర్, కొనకనమిట్ల ఎం పద్మజ, మార్కాపురం జి.రమేష్‌కుమార్, తర్లుపాడు ఎస్ అబ్దుల్ హమీద్, అర్ధవీడు జె.ప్రసాదరావు, కంభం వైవీబీ కుటుంబరావు, గిద్దలూరు డి.పద్మనాభుడు, బేస్తవారిపేట వి.లావణ్య, రాచర్ల టి.మస్తాన్, సీఎస్‌పురం ఎంవీకే సుధాకర్‌రావు, హెచ్‌ఎంపాడు ఆర్ యశోద, జరుగుమల్లి కేఎస్ చక్రవర్తి, పామూరు శేఖర్‌పాష, కనిగిరి ఏ సురేష్‌లను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

తప్పుడు రాతలు మానుకోవాలి

● జేసీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పుత్తా శివశంకర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న శివశంకర్‌రెడ్డి

నాగులుప్పలపాడు: రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కలహాలు సృష్టించేలా విలువలు లేని పత్రికలు నడుపుతూ విషపు రాతలు రాస్తున్న రామోజీరావు వంకర బుద్ధులు మానుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, జేసీఎస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పుత్తా శివశంకరరెడ్డి అన్నారు. నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాలపూడి గ్రామంలో శనివారం జిల్లా జేసీఎస్ కన్వీనర్ పాలడుగు రాజు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీ రంగానికి సంబంధించి పెట్టుబడుల విషయంలో తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు. శనివారం ఈనాడు పత్రికలో ప్రచురితం చేసిన కథనంలో ఎంత నిజం ఉందో చంద్రబాబు కోవర్ట్‌గా ఉన్న రామోజీరావే చెప్పాలని, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు రాజధానే లేకుండా పరిపాలించిన చంద్రబాబు రాష్ట్రానికి ఏ పెట్టుబడులూ రాకుండా చేశాడని విమర్శించారు. ఈ నిజాలు చెప్పకుండా దశాబ్దాల కాలం నుంచి అభివృద్ధిలో ఉన్న హైదరాబాద్ నగరానికి, అసలు రాజధాని లేకుండా చంద్రబాబు తయారు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు పొంతనపెట్టి విద్వేషపూరిత వార్తలు రాస్తున్న రామోజీరావు నిజాలు తెలుసుకోవాలన్నారు. చంద్రబాబుకు గుత్తేదారుగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనకు, జగన్ మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నాడు-నేడులో విద్యా వైద్య రంగాల్లో వ్యత్యాసాన్ని తెలియజేస్తూ ఈనాడు పత్రికలో నిజాలు రాసే దమ్ముందా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పరిపాలన సాగిస్తున్న జగన్ మోహన్ రెడ్డి పట్ల విషపురాతలు ఇప్పటికైనా మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

సుబాబుల్

సుబాబుల్ సాగుచేసే రైతులకు మంచిరోజులొచ్చాయి. ఈ కర్రకు మార్కెట్లో గిరాకీ ఎక్కువగా ఉండడంతో రైతుల లాభాలు చవిచూస్తున్నారు. ఐదేళ్ల కిందట టన్ను ధర కనీసం వెయ్యి రూపాయలు కూడా వచ్చేది కాదు. నేడు కొనుగోలుదారులు నేరుగా రైతు వద్దకే వచ్చి టన్నుకు రూ.5500 నుంచి రూ.6 వేలు చెల్లించి కర్రను కొనుగోలు చేస్తున్నారు. దాదాపు దశాబ్దన్న తరువాత ఈ ధరలు రావడంతో రైతుల ఆనందాలకు అవధుల్లేవు. వేళ్ల కుదుళ్లతో సహా పీకేసిన రైతులే నేడు సుబాబుల్ సాగుపై మక్కువ చూపిస్తున్నారు.



ట్రాక్టర్లకు లోడు చేస్తున్న సుబాబుల్ కర్ర

- మార్కెట్లో మంచి ధరలు
- టన్ను ధర రూ.5,500 నుంచి రూ.6 వేలకు పెంపు
- 16 ఏళ్ల తర్వాత ఈ ధరలు
- సుబాబుల్, జామాయిల్ సాగుపై రైతుల ఆసక్తి

చీమకుర్తి: కర్ర కోత కోయాల్సిన పనిలేదు. దానిపై నున్న తాట తీయాల్సిన అవసరమూ లేదు. పొలంలో ఉన్న సుబాబుల్, జామాయిల్ తోటలు ఎలా ఉన్నాయో అలాగే ఎకరాలకు ఎకరాల చొప్పున బయ్యర్లు నేరుగా రైతుల చేతిలో డబ్బులు పెట్టి కర్రను కొనుగోలు చేస్తున్నారు. మూడేళ్ల పాటు పెంచిన తోటలో సుబాబుల్, జామాయిల్ టన్ను ధర రూ.5,500 నుంచి రూ.6 వేల వరకు పలుకుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఐదేళ్ల కిందట టన్ను ధర కనీసం వెయ్యి రూపాయలు లెక్కన కొనుగోలు చేసిన పరిస్థితులతో పోల్చుకుంటుండటంతో ఇప్పుడు రైతులకు సుబాబుల్, జామాయిల్ ధరలకు ఇస్తున్న ధర ఐదారు రెట్లు పెరగటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖలో నమోదైన గణాంకాలను పరిశీలిస్తే ఎప్పుడో 16 సంవత్సరాల క్రితం టన్ను రూ.7 వేల వరకు పలికింది. ఇప్పుడు దాదాపు అదే స్థాయికి చేరటంతో రైతులు ఇతర పంటల నుంచి దృష్టి మార్చుకొని నూతనంగా సుబాబుల్, జామాయిల్ తోటలు సాగు చేయటంలో ఆసక్తి చూపిస్తున్నారు. ఇతర పంటలు సాగు చేసి వ్యవసాయ ఖర్చులతో భరించలేని భారంతో పంట చివర్లో నష్టాలు వస్తుండటంతో రైతులు సుబాబుల్‌లు, జామాయిల్ తోటలు సాగు చేసేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి సుబాబుల్, జామాయిల్ తోటలు నాటిన తర్వాత మూడేళ్ల పాటు చిన్న చిన్న ఖర్చులు తప్ప పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం లేకపోవడంతో రైతులు ఎక్కువ మంది వాటి సాగును ఇష్టపడుతున్నారు. మూడు సంవత్సరాల తర్వాత ఎకరానికి 25 టన్నుల నుంచి 35 టన్నుల కర్ర దిగుబడి వస్తుండటంతో ఒక్కో ఎకరానికి రూ.1.80 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తోంది. ఒక రైతు సరాసరిన 5 ఎకరాల నుంచి 10 ఎకరాల వరకు సుబాబుల్, జామాయిల్ తోటలు సాగు చేస్తున్నారు. 10 ఎకరాలు సాగు చేసిన మోతుబరి రైతుకు సరాసరిన మూడేళ్ల తర్వాత టన్ను రూ.6 వేల వంతున లెక్కగట్టినా రూ.18 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఆదాయం వస్తోంది.

జామాయిల్ తోటలే అత్యధిక సాగు

జిల్లా మొత్తం మీద సుబాబుల్, జామాయిల్, సరుగుడు తోటలు ఉండగా వాటిలో జామాయిల్ తోటలే అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్నాయి. సుబాబుల్, జామాయిల్, సరుగుడు తోటలన్నీ కలిపి 31.4 వేల ఎకరాల్లో 12.16 లక్షల టన్నుల దిగుబడి వస్తుండగా ఒక్క జామాయిల్ తోటలే 26.8 వేల ఎకరాల్లో 10.7 లక్షల టన్నుల కర్ర దిగుబడి వస్తోంది. రెండో స్థానంలో సుబాబుల్, మూడో స్థానంలో సరుగుడు తోటలు సాగు చేస్తున్నారు. మూడు పంటలు కలిపి 4,729 మంది రైతులు జిల్లాలోని 8 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో సాగు చేస్తున్నారు.

మొదళ్లతో పీకేసిన వారే నేడు కొత్తగా నాట్లు:

నాలుగైదేళ్లకు ముందు సుబాబుల్, జామాయిల్ తోటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక పొలాల్లో సాగు చేసిన మొక్కలను వేళ్ల కుదుళ్లతో సహా పీకేసిన రైతులే ఇప్పుడు వస్తున్న మద్దతు ధరను చూసి ఇతర పంటలు కూడా మానుకొని సుబాబుల్, జామాయిల్ తోటల సాగువైపు సానుకూలంగా ఉండటం శుభపరిణామమని మార్కెట్ కమిటీ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే ధర ఇలాగే రానున్న నాలుగైదేళ్ల పాటు ఉంటే పొగాకు, ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఎక్కువ మంది రైతులు సుబాబుల్, జామాయిల్ తోటలవైపు దృష్టి కేంద్రీకరించే అవకాశాలు పుష్కలంగా ఉంటాయని రైతులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మద్దిపాడు టాప్:

నూతనంగా ఏర్పడిన ప్రకాశం జిల్లాలోని 8 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో సంతనూతలపాడు కేంద్రంగా ఉన్న మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో సాగవుతున్న సుబాబులు, జామాయిల్ తోటల విస్తీర్ణం జిల్లాలోనే అగ్రస్థానంలో ఉంది. జిల్లా మొత్తం 12.16 లక్షల టన్నుల కర్ర ఏడాదికి దిగుబడి అవుతుండగా దానిలో ఒక్క మద్దిపాడు మార్కెట్ కమిటీ పరిధిలోనే చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు మండలాల పరిధిలో కలిపి ఏడాదికి 2.07 లక్షల టన్నుల కర్ర దిగుబడి అవుతోంది. తర్వాత స్థానం కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులు ఎక్కువ విస్తీర్ణంలో సుబాబులు, జామాయిల్ తోటలను సాగు చేస్తున్నారని జిల్లా మార్కెటింగ్ శాఖ గణాంకాలు ధ్రువీకరిస్తున్నాయి.



సంతనూతలపాడులోని ఏఎంసీ కార్యాలయం

16 ఏళ్ల క్రితం రోజులు వచ్చాయి



రైతులకు 16 సంవత్సరాల క్రితం సుబాబుల్, జామాయిల్‌కు టన్నుకు రూ.7 వేల వరకు పలికింది. మళ్లీ ఇప్పుడు దాదాపు 6 వేల వరకు ధర పలుకుతోంది. ఇదే డిమాండ్ ఇలాగే ఉంటే రానున్న రోజుల్లో మద్దతు ధర ఇంకా పెరిగే అవకాశాలున్నాయి. ప్రస్తుతం జిల్లాలోని 8 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో ఏడాదికి 12.16 లక్షల టన్నుల కర్ర దిగుబడి వస్తుంది. జిల్లాలో 31.4 వేల ఎకరాల విస్తీర్ణంలో 4729 మంది రైతులు సుబాబుల్, జామాయిల్, సరుగుడు తోటలు సాగు చేస్తున్నారు. రానున్న రోజుల్లో వాటి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలున్నాయి.

- కేవీఎస్ ఉపేంద్రకుమార్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, ఒంగోలు

ఇళ్ల పట్టాల పంపిణీకి శరవేగంగా పనులు



అగ్రహారం జగనన్న కాలనీ స్థలం వద్ద లే అవుట్‌ను పరిశీలిస్తున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి తదితరులు



వెంగముక్కపాలెం జగనన్న కాలనీ లే అవుట్ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ

- నిరంతరం పనులపై ఉన్నతాధికారులతో ఆరా తీస్తున్న బాలినేని
- వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణీ
- ఇళ్ల స్థలాల పనులను పరిశీలించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేదలకు ఇంటి పట్టాలు ఇస్తానని మాట ఇచ్చి అందుకు సంబంధించిన నిధులను జిల్లాకు విడుదల చేయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు బాలినేని ఉన్నతాధికారులతో మాట్లాడుతూ పట్టాల పంపిణీకి సంబంధించి తీసుకుంటున్న చర్యలు, ప్లాట్ల ఏర్పాటు, ఇళ్ల స్థలాల వద్ద మౌలిక వసతులపై ఆరాతీస్తూ తగిన సూచనలు చేస్తున్నారు. ఇప్పటికే ఇళ్ల స్థలాల కోసం భూములు ఇచ్చిన రైతులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారు. పట్టాలు ఇచ్చేందుకు ఆయా భూముల్లో శరవేగంగా పనులు జరుగుతున్నాయి. 25 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ పండుగ త్వరలో జరగనుంది.

దీనికి సంబంధించి శనివారం కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ మల్లేశ్వరపురం, ఎన్ అగ్రహారం, వెంగముక్కపాలెం తదితర గ్రామాల్లో పట్టాల పంపిణీ కోసం భూముల్లో జరుగుతున్న పనులను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణతో కలిసి పరిశీలించారు. ఇళ్ల పట్టాల పంపిణీకి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇళ్ల స్థలాల కోసం 520 ఎకరాలు గుర్తించామని, వాటిలో ఇప్పటికే 435 ఎకరాల భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి భూములు ఇచ్చిన రైతుల ఖాతాల్లో సుమారు రూ.166 కోట్లు జమ చేశామన్నారు. మల్లేశ్వరపురం, అగ్రహారం, వెంగముక్కలపాలెం గ్రామాల్లో సంబంధిత భూముల్లో జంగిల్ క్లియరెన్స్, సర్వే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ లే అవుట్‌లకు అప్రోచ్ రోడ్లు, డ్రైనేజి సదుపాయాలు కల్పించేందుకు ఓయూడీఏ, అర్బన్ ఇంజినీర్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. పంపిణీ కోసం ఇళ్ల పట్టాల ప్రింటింగ్ ఇప్పటికే పూర్తయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో లాటరీ పద్ధతిలో ప్లాట్ల కేటాయింపు చేస్తామన్నారు. అనంతరం వారికి ప్లాట్ మ్యాపింగ్ చేసి వివరాలతో పట్టాల పంపిణీ చేస్తామని వివరించారు. రెండు వారాల పాటు రెవెన్యూ, ఓయూడీఏ, మున్సిపల్ అధికార యంత్రాంగం రాత్రి పగలు తేడా లేకుండా స్థలాలను సిద్ధం చేసి స్టోన్ ప్లాంటేషన్, అంతర్గత రోడ్లు ఇతర మౌలిక వసతుల పనులు నిర్వహిస్తారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పాత్రికేయులకు వెంగముక్కపాలెంలో ఇళ్ల స్థలాలు:

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆ దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. వెంగముక్కలపాలెం లే అవుట్ పక్కనే పాత్రికేయులకు కూడా ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అందుకోసం అవసరమైన భూమిని గుర్తించాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కలెక్టర్‌తో పాటు ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఓఎంసీ కమిషనర్ జస్వంత్‌రావు, తహశీల్దార్ మురళి, ఇతర అధికారులు ఉన్నారు.

మత్స్యకారులకు అండగా నిలుస్తాం

● జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున

మద్దిపాడు: మత్స్యకారులకు వైఎస్‌ఆర్ సీపీ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. మండలంలోని మల్లవరం గ్రామం వద్ద ఉన్న కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ జలాశయంలో శనివారం చేపపిల్లలు వదిలే కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మత్స్యకారులకు ప్రభుత్వం తరఫున పలు పథకాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రమాదవశాత్తు మత్స్యకారుడు చనిపోతే రూ.10 లక్షల పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో ప్రభుత్వమే చేపపిల్లలను కొనుగోలు చేసి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లోని మత్స్యకారులకు వేట నిషేధం సమయంలో వారికి జీవన భృతి ఇప్పించడానికి సంబంధిత మంత్రి, ఉన్నతాధికారులతో మాట్లాడుతానన్నారు. గతంలో మాదిరిగా మత్స్యకారులకు ద్విచక్రవాహనాలు, సరుకు మార్కెట్‌కు తీసుకు వెళ్లడానికి ఆటోలు ఇప్పించే ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, ఆయన పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి ఉన్నతి కోసం పాటు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా అందించే పథకాలు కుల, మత, పార్టీ రహితంగా అందరికీ అందించేందుకు సీఎం అందరికీ దిశా నిర్దేశం చేశారన్నారు. ఆయన అడుగు జాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేసేందుకు తనకు కూడా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు మేలు చేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జునను నియోజకవర్గ ఇన్‌చార్జిగా వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మేరుగు నాగార్జున ఆధ్వర్యంలో మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమం అనంతరం మత్స్యశాఖ జేడీ ఆవుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రిజర్వాయర్‌లో నీరు తక్కువగా ఉన్నందున కేవలం 7.5 లక్షల చేపపిల్లలు మాత్రమే వదులుతున్నామని, రిజర్వాయర్‌లో మరో 11 లక్షల పిల్లల వరకూ వదలడానికి అనుమతులు ఉన్నాయని చెప్పారు. ఆయన తన సిబ్బందితో కలిసి ఇన్‌చార్జి మంత్రిని సన్మానించి జ్ఞాపికను అందించారు. మత్స్యకారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తమకు బొచ్చెపిల్లలు కావాలని చెప్పిన వెంటనే మంత్రి స్పందించి కలెక్టర్‌తో మాట్లాడి వాటిని ఇప్పించారని తెలుపుతూ మేరుగు నాగార్జునకు, మత్స్యశాఖ జేడీకి సన్మానం చేశారు. కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, ఎంపీడీఓ సుగుణమ్మ, డిప్యూటీ తహశీల్దార్ ఆశా జ్యోతి, మాజీ ఎంపీపీ నారా విజయ లక్ష్మి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, అన్నంగి సర్పంచ్ పల్లపాటి లోకేశ్వరి, ఎంపీటీసీలు పల్లకి పద్మావతి పైనం ప్రభాకర్, బొమ్మల దేవదాసు, రాయపాటి రమేష్, సీనియర్ నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, పోతినేని శ్రీనివాసరావు, మండవ బాల చంద్రమౌళి, సన్నపు రెడ్డి రమణమ్మ, జయమ్మ, ప్రసన్న, పలువురు గ్రామస్తుల, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో చేప పిల్లలు వదులుతున్న మంత్రి మేరుగు నాగార్జునతో నాయకులు

త్వరలో వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం

● విలేకరుల సమావేశంలో మంత్రి ఆదిమూలపు సురేష్



మాట్లాడుతున్న మంత్రి సురేష్

సింగరాయకొండ(టంగుటూరు): వెలిగొండ ప్రాజెక్టును ఈ నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా జాతికి అంకితం చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రకటించారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజిలో శనివారం నాల్గవ విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. తాను చేసే ప్రతి కార్యక్రమానికి తన స్వంత ఖర్చులే పెట్టుకుంటున్నానన్నారు. ఇటీవల పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కూడా తన స్వంత ఖర్చులే అని ఒక్కొక్క పుస్తకం రూ.160 చొప్పున మొత్తం 2 వేల పుస్తకాలు తయారు చేయించి పంపిణీ చేశానన్నారు. కానీ కొండపి ఎమ్మెల్యే స్వామికి నా గురించి సరిగా తెలియక అసత్య ఆరోపణలు చేస్తున్నాడని విమర్శించారు. ఆయన ఎంతసేపటికీ జగన్‌మోహన్‌రెడ్డినే విమర్శించటమే పనిగా పెట్టుకున్నాడే తప్ప మేము చేస్తున్న అభివృద్ధి మాత్రం ఆయనకు కనబడటం లేదని దుయ్యబట్టారు. ఆయన ఏరోజైనా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నాడా, ప్రభుత్వ కార్యాలయాలు ఏవిధంగా పనిచేస్తున్నాయో పరిశీలించాడా అని ఎద్దేవా చేశారు. గత నాలుగున్నరేళ్లుగా కుంభకర్ణుడిలా ఆయన నిద్రపోతున్నాడని, ఇప్పుడు నిద్ర లేచి షూరిటీ అంటూ గడప గడపకు తిరుగుతున్నాడన్నారు. ప్రభుత్వం పై బురద జల్లడమే అతని ముఖ్య ఉద్దేశమన్నారు. యర్రగొండపాలెంలో తాను ఎంతో అభివృద్ధి చేశానని, తాను చేసిన అభివృద్ధి చెప్పాలంటే ఒకరోజు పడుతుందని మంత్రి సురేష్ తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పెద్దదోర్నాలలో రూ.46 కోట్లతో మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి, ప్రభుత్వ డిగ్రీ కాలేజి, కళ్యాణమండపాల నిర్మాణం, యర్రగొండపాలెంలో రూ.26 కోట్లతో 100 పడకల ఆస్పత్రిని నిర్మించామని.. ఎమ్మెల్యే స్వామి అధికారంలో ఉన్నప్పుడు కొండపి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమా అని డిమాండ్ చేశారు. తాను యర్రగొండపాలెం, పెద్దదోర్నాలలో రెండు బస్టాండ్లు ఏర్పాటు చేశానని దోర్నాల బస్‌స్టేషన్‌కు నగర నడిబొడ్డున తన స్వంత నిధులతో కోట్లాది రూపాయల విలువైన ఒకటిన్నర ఎకరా స్థలాన్ని కొని ఆర్టీసీకి ఇచ్చినట్లు చెప్పారు. రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించానన్నారు. ఎంతసేపటికీ స్వామి వెలిగొండ ప్రాజెక్టు గురించి, మార్కాపురం జిల్లా గురించి మాట్లాడతాడని మా విధానంలో ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గాన్ని జిల్లాగా చేసినట్లు తెలిపారు. ఆ ప్రకారం మార్కాపురానికి అన్యాయం జరగకుండా పరిపాలన పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు సబ్‌కలెక్టరును నియమించామన్నారు. టీడీపీ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పనులు నత్తనడకన నడిచాయని విమర్శించారు. నేను చెత్తో, బంగారమో ప్రజలే తేలుస్తారని మంత్రి సురేష్ అన్నారు. మా అధినేత విధానం ప్రకారం ఎన్నికల వ్యూహంలో భాగంగా 60 పైచిలుకు నియోజకవర్గాల్లో అభ్యర్థులను మార్చారని అందులో ఎస్సీలతో పాటు బీసీలు, ఓసీలు కూడా ఉన్నారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే స్వామి కి భయం పట్టుకుందని అభివృద్ధి చేసి ఎన్నికల్లో ఓటు అడగటం అతనికి, అతని అధినేతకు చేతకాదని.. గొడవలు సృష్టించి గెలవాలన్నదే వారి అభిమతమన్నారు. తాను రెండు నెలల్లో నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశామో చెప్పి ఎన్నికల్లో ఓటు అడుగుతానని మంత్రి సురేష్ వివరించారు. కొండపి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటమే తన లక్ష్యమని తెలిపారు.

పన్నుల వసూళ్లలో వేగం పెంచాలి


అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ జస్వంతరావు

ఒంగోలు సబర్బన్: నగరపాలక సంస్థ పరిధిలో పన్నుల వసూళ్లలో వేగం పెంచాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన నగర కమిషనర్ ఎం.జస్వంతరావు మున్సిపల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. స్థానిక ఆయన చాంబర్‌లో శనివారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆస్తిపన్ను, మంచినీటి కుళాయి పన్ను, ఖాళీ స్థలం పన్నుల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో ఆస్తిపన్ను వసూళ్లలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మాత్రం కచ్చితంగా 95 శాతం వసూలు చేయాల్సిందేనని ఆదేశించారు. ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నగరంలోని వార్డు సచివాలయాల్లో పర్యటించి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు. పన్ను చెల్లించని వారిని స్వయంగా సంప్రదించి వారిచే పన్నులు కట్టించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డు పరిపాలనా కార్యదర్శులకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి లక్ష్యాల ప్రకారం వసూలు చేయాలని ఆదేశించారు. నగర ప్రజలు కూడా నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన ఆస్తిపన్ను, కుళాయి పన్ను, ఖాళీ స్థలాల పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కమిషనర్ సూచించారు. ముందుగా పన్నులు చెల్లించిన నగర ప్రజలకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు.


డ్వాక్రా రుణ మాఫీ చెక్కు అందజేస్తున్న మంత్రి సురేష్


జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ

మహిళల ఆర్థికాభివృద్ధికి సీఎం కృషి

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ సురేష్
- వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల్లో వ్యాఖ్య

సింగరాయకొండ (టంగుటూరు): రాష్ట్రంలో డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి, మహిళా సాధికారికతకు, ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు పూర్తి స్థాయిలో నాలుగు విడతలుగా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా రుణమాఫీ చేశారని తెలిపారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని ఏఆర్‌సీ అండ్ జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో శనివారం మధ్యాహ్నం జరిగిన వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల్లో ముఖ్య అతిథిగా మాట్లాడారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద రాష్ట్రంలో సుమారు 8 లక్షల డ్వాక్రా గ్రూపులుండగా 80 లక్షలకు పైగా లబ్ధిదారులున్నారని వీరికి సుమారు 25 వేల కోట్ల రూపాయలకు పైగా రుణ మాఫీ చేశారన్నారు. నియోజకవర్గంలో 6,057 గ్రూపులకు సుమారు 200 కోట్ల రూపాయలు రుణ మాఫీ జరిగిందన్నారు. నాలుగో విడతలో ఒక్క సింగరాయకొండ మండలంలో 1,291 డ్వాక్రా గ్రూపులు ఉండగా 12,546 మంది గ్రూపు మహిళలకు రూ. 10.07 కోట్లను రుణమాఫీ కింద అందించారని వివరించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 2014లో అనంతపురం సభలో డ్వాక్రా మహిళల రుణాలను రద్దు చేసి వారు కోల్పోయిన బంగారు నగలు, పుస్తెలు తెచ్చి ఇస్తానని మాట ఇచ్చాడని కానీ..కేవలం ఎన్నికల సమయంలో పసుపు కుంకుమ పథకం కింద ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు అందించారని విమర్శించారు. అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేకపోతే వారి ఉసురు తగులుతుందని అందుకు చంద్రబాబే నిదర్శనమన్నారు. 2019 ఎన్నికల్లో జగన్‌పై నమ్మకంతో అక్కచెల్లెమ్మలు 175 సీట్లకు 151 కట్టబెట్టారని జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల మేనిఫెస్టోను నూరు శాతం అమలు చేశారన్నారు. కానీ చంద్రబాబు తప్పిన మాటకు శిక్షగా టీడీపీని 23 సీట్లకే పరిమితం చేశారని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో కూడా మహిళలంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి కొండపిలో తన గెలుపునకు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డ్వాక్రా మహిళలకు 10.07 కోట్ల రూపాయల వైఎస్సార్ ఆసరా చెక్కులు, 2.02 కోట్ల రూపాయల స్త్రీనిధి చెక్కులు, రుణాల చెక్కులను అందజేశారు. ముందుగా పీఎంఈజీపీ లబ్ధిదారుడు వాయిల తాతయ్యకు 10 లక్షల రూపాయల విలువ గల యూనిట్‌ను అందించారు. జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, ఎంపీపీ కట్టా శోభారాణి, డీఆర్‌డీఏ పీడీ వసుంధర, ఏరియా కోఆర్డినేటర్ సనిత, ఏంపీడీఓ టి. నాగేష్ కుమారి, ఏపీఎం డి. జయరాజ్, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఢాకా పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్‌ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్న, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము, పలువురు నేతలు మలినేని వెంకటేశ్వర్లు, తన్నీరు సుబ్బారావు, షేక్ షకీలా, గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, కొండూరి అంకయ్య, బల్లెకూర బ్రహ్మయ్య, షేక్ పటేల్, షేక్ సుల్తాన్, పఠాన్ రియాజ్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, షేక్ కరీం, షేక్ సలీం బాషా, షేక్ సలీం, శైలజ, గొరవరపు నాగేశ్వరరెడ్డి, మహిళలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న భూరక్షతో దళిత రైతులకు మేలు


కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

- పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: పేద వాళ్ల కోసం తండ్రి ఒక్క అడుగు ముందుకు వేస్తే, తాను రెండడుగులు వేస్తానంటూ.. తండ్రికి తగ్గ తనయుడిగా దళితులపై తన ప్రేమను ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చాటుకున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున అన్నారు. జగనన్న సంపూర్ణ భూహక్కు కార్యక్రమంలో భాగంగా పట్టాల పంపిణీ కార్యక్రమంను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి దళితులు భూమి కొనుగోలు పథకం కింద ప్రభుత్వం ఇచ్చిన భూమిపై సంపూర్ణ హక్కులు లేక ఇబ్బందిపడుతున్నారన్నారు. దీనిని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లబ్ధిదారులు ఈ భూములను బదలాయించుకోవడానికి ఉన్న అడ్డంకులను తొలగించారని తెలిపారు. రాబోవు రోజుల్లో దళితులంతా ఏకతాటిపై ఉండి ఆయన్ను తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 342 మంది రైతులకు 249 ఎకరాలకు గాను సంపూర్ణ భూహక్కు పత్రాలను, మాదిగ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ కొమ్మూరి కనకారావుతో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. తొలిసారిగా మండల పరిషత్ కార్యాలయంకు విచ్చేసిన మంత్రి నాగార్జునకు ఎంపీపీ దంపతులు నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ పూల బోకేతో స్వాగతం పలికారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, లిడ్ క్యాప్, శాలివాహన కార్పొరేషన్, హౌసింగ్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు కంచర్ల సుధాకర్, పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయ్ కుమార్, చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీను, తుమ్మల బ్రహ్మారెడ్డి, అన్నెం వెంకట్రామిరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

- కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై శనివారం స్థానిక ప్రకాశం భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నేపథ్యంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పక్కాగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 69 పరీక్ష కేంద్రాల్లో 44,733 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. వారిలో 21,570 మంది మొదటి సంవత్సరం, 23,163 మంది రెండో సంవత్సరం విద్యార్థులు ఉన్నారన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విద్యార్థులు 8.30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా తెలియపరచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీటింగ్, లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్నపత్రాలు తరలించేందుకు రవాణా శాఖ అధికారులు తగిన వాహనాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయిన తర్వాత సమాధాన పత్రాలను సీల్డ్ కవర్‌లో పోస్టల్ శాఖకు అందజేయాలన్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జెరాక్స్, ఇంటర్‌నెట్ కేంద్రాలను మూసివేయాలన్నారు. అంతేగాకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. స్క్వాడ్ చురుగ్గా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, ఆర్ఐఓ సైమన్ విక్టర్, డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుధాకర్, వైద్యారోగ్య, విద్యుత్, తపాలా, ఖజానా శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

- మరో 8 మందికి గాయాలు
- గిద్దలూరు, జరుగుమల్లి మండలాల్లో వేరువేరుగా దుర్ఘటనలు


మృతిచెందిన శ్రీనివాసులు


మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

గిద్దలూరు రూరల్: రెండు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతిచెందగా, 8 మందికి గాయాలయ్యాయి. గిద్దలూరు మండలం దిగువమెట్ట గ్రామ సమీపంలో, జరుగుమల్లి మండలం చిరికూరపాడు ఎస్సీకాలనీ వద్ద ఈ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. గిద్దలూరు మండలం దిగువమెట్ట గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో శనివారం బియ్యపులోడు గల బొలేరో వాహనం నంద్యాల నుంచి గిద్దలూరు వైపు వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. గిద్దలూరు మండలం త్రిపురాపురం గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు, శిరివెళ్ల మండలం బలిజపేట గ్రామానికి చెందిన ఆసుల శ్రీనివాసులు, మరో గుర్తుతెలియని వ్యక్తి కలిపి మొత్తం 8 మంది అయ్యలూరు వద్ద గిద్దలూరు వచ్చేందుకు బియ్యపులోడు వాహనంపై ఎక్కారు. నల్లమల ఘాట్ రోడ్డు మలుపు వద్ద ప్రమాదవశాత్తూ బొలేరో వాహనానికి బ్రేకులు ఫెయిలై డివైడర్‌ను ఢీకొని బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఆసుల శ్రీనివాసులు (55), మరో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయాలపాలయ్యారు. వీరితో పాటుగా డ్రైవర్ నబికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సీఐ వై.వి.సోమయ్య తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పట్టణంలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

కట్టెల లోడు ట్రాక్టర్.. బైక్ ఢీకొని...


మృతి చెందిన మంజప్ప

జరుగుమల్లి: కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ను ఎదురుగా వచ్చిన యువకులు ఢీ కొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా.. ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన మండల పరిధిలోని చిరికూరపాడు ఎస్సీ కాలనీ వద్ద శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో చోటు చేసుకుంది. కామేపల్లిలో బేకరీ నిర్వహించే ముగ్గురు యువకులు మోటారు బైకుపై టంగుటూరు నుంచి కామేపల్లి వెళుతున్నారు. చిరికూరపాడు ఎస్సీ కాలనీ వద్దకు రాగానే.. కామేపల్లి నుంచి టంగుటూరు వైపు కట్టెల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఎదురుగా వచ్చింది. రాత్రి సమయం కావడంతో కట్టెల లోడు కనిపించక వాటిని బైక్ ఢీకొట్టింది. దీంతో అపాచి మోటారు బైకు నడుపుతున్న యస్.మంజప్ప (36), వెనుక కూర్చున్న కె.వై విజేత (28) ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. వీరి మధ్యలో కూర్చున్న వి.రఘువీర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది మృతదేహాలను, క్షతగాత్రుడిని ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు. కాగా మృతులు, క్షతగాత్రునిది కర్ణాటక రాష్ట్రంలోని పగాచి పలాలే అనే ప్రాంతంగా తెలిసింది. ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ పరారీలో ఉన్నాడు. జరుగుమల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

బాధ్యతలు చేపట్టిన ఒంగోలు నూతన డీఎస్పీ


డీఎస్పీ కిషోర్‌బాబు

ఒంగోలు సబర్బన్: ఒంగోలు నూతన డీఎస్పీగా ఎం.కిషోర్ బాబు శనివారం బాధ్యతలు చేపట్టారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై ఒంగోలు వచ్చారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న వి.నారాయణస్వామిరెడ్డి భీమవరం డీఎస్పీగా బదిలీపై వెళ్లారు.

ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటించాలి

- ఆర్డీఓ విశ్వేశ్వరరావు


సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీఓ విశ్వేశ్వరరావు

ఒంగోలు అర్బన్: రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ప్రకటించిన తర్వాత రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలు పక్కాగా పాటించాలని ఒంగోలు ఆర్డీఓ విశ్వేశ్వరరావు సూచించారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, నియోజకవర్గ ఎన్నికల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలన చేసినట్లు తెలిపారు. నియోజవర్గానికి సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పరిశీలన, చెక్‌పోస్టుల ఏర్పాటుపై చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఒంగోలు తహసీల్దార్ మురళి, కొత్తపట్నం డీటీ అర్జున్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, ఇతర పార్టీల ప్రతినిధులు సంజీవ, రసూల్, రాజశేఖర్, సత్యం, రమేష్, స్వరూప్, శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను హత్య చేసిన వారిని శిక్షించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న రెవెన్యూ సంఘ నాయకులు, ఉద్యోగులు

ఒంగోలు అర్బన్: విశాఖపట్నం రూరల్ తహసీల్దార్ రమణయ్యను హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని జిల్లా రెవెన్యూ సంఘ అధ్యక్షుడు ఆర్వీఎస్ కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. రెవెన్యూ సంఘం ఆధ్వర్యంలో ప్రకాశం భవనం వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ హత్యకు పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఆదివారం విజయవాడలో జరిగే అత్యవసర సమావేశంలో తదుపరి కార్యాచరణ ప్రకారం నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీ ఆర్ఎస్ఏ కలెక్టరేట్ అధ్యక్షుడు ఊతకోలు శ్రీనివాసరావు, ఇతర నాయకులు డేనియేలు, వెంకటేశ్వరరాజు, కాశయ్య, కలెక్టరేట్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున


సభలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున, పాల్గొన్న వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు

మద్దిపాడు: మహిళా సాధికారత, సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో డ్వాక్రా మహిళలకు శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా నాలుగో విడత ఆసరా చెక్కులను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. గత టీడీపీ ప్రభుత్వం డ్వాక్రా మహిళల నడుము విరిచిందని, వారికి ఇస్తామన్న రుణాలు ఇవ్వకుండా ముప్పతిప్పలు పెట్టి దిగిపోయారని గుర్తుచేశారు. కానీ, 2019 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డ్వాక్రా మహిళల కష్టాలను గమనించి మన ప్రభుత్వం వస్తే డ్వాక్రా మహిళల రుణాలను మాఫీ చేస్తానని చెప్పి నాలుగు విడతల్లో రూ.44.50 కోట్లను మద్దిపాడు మండలంలోని డ్వాక్రా మహిళలకు అందించారన్నారు. ఎన్నికల హామీలన్నీ ముఖ్యమంత్రి అమలు చేసుకుంటూ పోతుంటే.. కడుపుమంట తట్టుకోలేని చంద్రబాబు నిస్సిగ్గుగా డబ్బులన్నీ పంచిపెడుతూ రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నాడంటూ జగన్‌ను విమర్శించడాన్ని మహిళలు గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చే సరికి మహిళలందరికీ అర్థంకాని తాయిలాలు ఇస్తామంటూ బాబు మభ్యపెడుతున్నాడని విమర్శించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన వ్యక్తి ఏ ఒక్క పథకాన్నీ ప్రజలకు పూర్తిగా ఇవ్వలేదని, ఇచ్చి ఉంటే చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. టీడీపీ హయాంలో గ్రామాల్లో పెన్షన్ తీసుకోవాలంటే ఎవరైనా చనిపోతేనే పెన్షన్ ఇచ్చేవారని, కానీ మన ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ ప్రతి నెలా 1వ తేదీ తెల్లవారేసరికి వలంటీర్లు ఇళ్లకు వెళ్లి మరీ పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. పేదవాడికి సహాయం చేద్దామన్న ఆలోచన కూడా చేయని చంద్రబాబు.. చివరకు పేద పిల్లలకు ఇంగ్లిషు చదువులు చెప్పిస్తుంటే దానిపై కూడా ఏడ్చారని గుర్తుచేశారు. తన పచ్చ పత్రికల ద్వారా పుంఖానుపుంఖాలుగా విషం చిమ్ముతూ కథనాలు వండి వారుస్తున్నారని అన్నారు. సీఎం జగన్ పథకాలకు అప్పులు చేస్తున్నాడంటూ చంద్రబాబు బ్యాండ్ మేళం ప్రచారం చేస్తోందన్నారు. కేవలం నాలుగున్నర సంవత్సరాల వ్యవధిలో ఇన్ని పథకాలను సీఎం అమలు చేస్తే.. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఏ పథకాలూ అందించకుండానే తాను, తన పార్టీ నాయకులు కలిసి రాష్ట్రాన్ని దోచుకున్నారని మంత్రి మేరుగు ఘాటుగా విమర్శించారు. అందుకే మహిళామతల్లులు ఆలోచించి ఎవరు మేలు చేస్తారనే విషయాన్ని గ్రహించి వచ్చే ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి జగన్‌కు ఓటేసి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు.

ముందుగా ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రిని మన సంతనూతలపాడు నియోజకవర్గానికి పార్టీ ఇన్‌చార్జిగా వేశారని, ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మేరుగు నాగార్జునను మరో మారు మంత్రిగా చేసుకుందామని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుగుణమ్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు వైస్ ఎంపీపీలు మోరబోయిన విజయలక్ష్మి, పైడిపాటి వెంకట్రావు, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బెజవాడ రాము, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఓబులరెడ్డి, చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, మోరబోయిన సంజీవరావు, మజీద్, రాయపాటి రమేష్, గుడ్డపాతల రవి, గట్టినేని అయ్యన్న, అన్వేష్, పలువురు సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు, ఏపీఎం నరేంద్రకుమార్, డాక్టర్ వైఎస్సార్ కేపీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.